18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 12 నవంబర్ 2024 | పేజీలు 8

## జనసేనలోకి వేణుగోపాలుడు

**ముందే చెప్పిన "సూర్య"**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రెండు రోజుల క్రితమే వేణుగోపాల్ రెడ్డి జనసేనలో చేరుతారని సూర్య దినపత్రికలో ప్రచురించిన విషయం పాటకులకు విధితమే. రాజకీయాల్లో విలువలు పాటిస్తున్న జనసేన అంటే తనకెంతో ఇష్టమని తన అనుయాయుల వద్ద వేణుగోపాల్ రెడ్డి గతంలో ప్రస్తావించినట్టు సమాచారం. అందరూ ఊహించిన విధంగానే సోమవారం అమరావతిలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో వేణుగోపాల్ రెడ్డి జనసేన కండువా కప్పుకున్నారు. వేణుగోపాల్ రెడ్డితో పాటు పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆహ్వానం పలికారు. ఎంతో ఉన్నత ఆశయంతో జనసేనలో అడుగుపెట్టిన తనకు ఎంతో సంతోషంగా ఉందని వేణుగోపాల్ రెడ్డి తన అనుచరులతో సంభాషించారు. గతంలో తాను ఎన్.వి.ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజల కోసం, గ్రామీణుల కోసం చేశామని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు

మిగతా 2లో

## చింతవరం కెనరా బ్యాంకులో

# లోన్ల స్కాం?

**బ్రోకర్లతో కుమ్మకైన మేనేజర్**

**సంబంధిత అధికారి చేయవలసిన పనికూడా సడిసప్పుడు కాకుండా మేనేజరే సక్కబెడుతున్నట్లు సమాచారం**

**ఇచ్చింది కొన్ని, ఇవ్వాల్సినవి కోకొల్లు**

**లోన్లు తీసుకొంటున్న బాధితులు**

**బ్రోకర్లకు సుమారుగా రూ.10 నుంచి రూ.20వేలు వరకు ఇవ్వాల్సి వస్తున్నట్లు తెలిసింది**




**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, చింతవరం గ్రామంలోని కెనరా బాంక్‌లో "లోన్లు" స్కాం మంచి ఊపు మీద ఉంది. బ్రోకర్‌ని పట్టేమా.. లోను కొట్టేమా.. అన్నట్లుగా సాగుతుంది. అర్హతతో న్యాయంగా పొంద వలసిన లోన్లు బ్రోకర్ల ద్వారా పొందవలసి వస్తుంటే బ్యాంక్ యాజమాన్యానికే తలవొంపుగా చెప్పవచ్చు. ఉన్నతంగా ఉండవలసిన మేనేజర్ ఇలా దిగజారుడు వ్యవహారం నడిపిస్తే, లంచం ఇచ్చి లోన్లు తీసుకున్న బాధితులు సరిగా కట్టకపోతే ఎవరిది బాధ్యత. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చింతవరం కెనరాబ్యాంక్‌పై దృష్టి పెట్టి రికవరీ గురించి ఆలోచించకపోతే ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండిపడే అవకాశముంది. ఇలాంటి ప్రలోభాలకు లొంగి ఇంకెన్ని విషయాలు బ్యాంక్‌లో జరుగుతున్నాయో చూసుకోవలసిన పరిస్థితి ఉంది. ఇటీవల కాలంలో కొన్ని బ్యాంకుల పరిస్థితి చూస్తుంటే ఆశ్చర్యం కలిగించే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మరి చింతవరం కెనరా బ్యాంక్ పరిస్థితి ఏమిటో ఉన్నతాధికారులకే తెలియాలి. ఈలోన్ల విషయంలోనే ఇలా ఉందా లేక ఇంకేమైనా జరుగుతున్నాయా కూడా ఆరాతీయాల్సి ఉంది.చింతవరం కెనరా బ్యాంక్‌లో ప్రవేట్ వ్యక్తుల ప్రమేయం అధికంగా ఉండనడంలో సంకోచం లేదు. కొన్ని నెలలుగా సి.సి కెమెరాల ఫుటేజీలను పరిశీలించిన కూడా ఎవరెవరు మేనేజర్‌ని అధికంగా కలుస్తున్నారు, వారితో మేనేజర్‌కి ఉన్న మతలబు


మిగతా 2లో

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో

# రైటర్లదే రాజ్యం...!

- సిండికేట్‌గా మారిన డాక్యుమెంట్ రైటర్లు
- ఏపని కావాలన్నా వారిని కలవాల్సిందే
- డాక్యుమెంట్ రైటర్లదే ఆధిపత్యం
- అధికారులు, సిబ్బందికి వాటాలు
- అటెండర్ నుంచి పైస్థాయి వరకు ఇదే తంతు
- లక్షలు దోచేస్తున్న వైనం
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్నఅధికారులు

**నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనికో రేటు**




**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** ఆ కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే.వారు చెప్తేనే అటెండర్ నుంచి అధికారుల వరకు పనిచేస్తారు. ఇదీ నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ జరుగుతున్న తంతు. నిన్న మొన్నటి వరకు ఎవరికి వారుగానే ఉన్న డాక్యుమెంట్ రైటర్లు ప్రస్తుతం సిండికేట్‌గా మారారు. పనికో రేటు ఫిక్స్ చేసి, కార్యాలయానికి వచ్చే ప్రజల నుంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో పనులు చేయించి వాటాలు పంచుతున్నారు. ఏ చిన్న పనైనా పెద్ద హడావుడి చేస్తూ అందినకాడికి దోచుకోడం నిత్యం జరుగుతున్నది. దందా బాగుండడంతో డాక్యుమెంట్‌రైటర్లు కార్యాలయం చుట్టూ దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. భూమి, రిజిస్ట్రేషన్ కోసం నేరుగా కార్యాలయానికి వెళ్లిన వారికి బ్రోకర్లను ఆశ్రయించాలని సిబ్బంది సూచిస్తున్నారు. పేరుకే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం. కానీ అక్కడంతా డాక్యుమెంట్ రైటర్లదే హవా. రిజిస్ట్రేషన్ కార్యాలయాల సమీపంలో అనధికారికంగా ఆఫీసులను ఏర్పాటు చేసుకుని అక్రమవసూళ్లకు పాల్పడుతున్నారు. కొనుగోలు, అమ్మకం దారుల డాక్యుమెంట్లను రెడీ చేయాల్సిన రైటర్లు సబ్ రిజిస్ట్రార్ సిబ్బందికి అదనపు ఆదాయ వనరుగా మారారు. అక్రమాలు బయట పడకుండా, సిబ్బంది తప్పులు ఎవరికీ కనపడకుండాచూడడంలో వారిదే ప్రధాన పాత్ర. వారిని కాదంటే రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఫైళ్లు ముందుకు కదలదు. అధికారులు కొర్రీలు

మిగతా 2లో

## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులుతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.



కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఛైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో టీటీడీ ఛైర్మన్ బీఆర్ .నాయుడు సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా ప్రమాణం చేశాక తొలిసారి ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి ధన్యవాదా లు తెలియజేసి స్వామి వారి ప్రసాదాలు, పుష్పగుచ్ఛం అందించారు. భక్తులకు స్వామి వారి దర్శనం, అన్నప్రసాదాలు, వసతి సౌకర్యాలపై రాజీలేకుండా సేవలందించాలని ముఖ్యమంత్రి టీటీడీ ఛైర్మన్‌కు సూచించారు. అలాగే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారాలోకేష్‌ని కలిసి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.



# నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైటర్లదే రాజ్యం..!

(మొదటిపేజీ తరువాయి)

పెడుతూ పార్టీలను తిప్పించుకుంటారు. కొందరు రిజిస్ట్రార్లే ప్రైవేటు వ్యక్తులకు నెలనెలా కొంత మొత్తం చెల్లించి ఏజెంట్లుగా నియమించుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు లేనిదే పని కావడం లేదు. వారి ఆధ్వర్యంలో మామూళ్ల పర్వం యథేచ్ఛగా సాగుతోంది. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అవినీతి మరక అంటకుండా వారి జేబుల్లోకి డబ్బులు దర్జాగా చేరుతున్నాయి. వారధులుగా డాక్యుమెంట్ రైటర్లు అనధికార విధులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోకి డాక్యుమెంట్ రైటర్లను అనుమతించకూడదు. కానీ, అక్కడ ప్రతి పనీ వారి ద్వారానే జరుగుతోంది.

**వారు చెబితేనే...** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునే పార్టీలు(అమ్మకం, కొనుగోలుదారులు) చలానా రూపంలో నిర్ణీత మొత్తం చెల్లించాలి. రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక సంబంధిత డాక్యుమెంట్లు కొనుగోలు దారుల చేతికి రావాలి. ప్రభుత్వ నిబంధనలు ఇలా ఉన్నా పార్టీలు నేరుగా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లకుండా అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసులనే ఆశ్రయిస్తున్నారు. సంబంధిత ఆస్తి విలువ ఆధారంగా పర్సంటేజీ రూపంలో రైటర్లు వారి నుంచి వసూలు చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పేరుతో స్టాంప్ డ్యూటీ చెల్లించే మొత్తంలో ఒక శాతం మామూళ్ల రూపం లో వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్ చెప్పినట్టు చేస్తే పని సాఫీగా సాగిపోతుంది. లేకుం టే కార్యాలయ సిబ్బంది సవాలక్ష కొర్రీలు పెడతా రు. దీనిని దృష్టిలో పెట్టుకొని క్రయ, విక్రయదారులు వారు అడిగినంత ఇచ్చుకొని పని పూర్తి చేయించుకుంటున్నారు. వసూలైన మొత్తం రోజం తా రైటర్ల దగ్గరే ఉంచుకుని సాయంత్రానికి సిబ్బంది కి అందజేస్తున్న విషయం బహిరంగ రహస్యమే.

**అడ్డదారి ఆదాయమే...** నాయుడుపేటలో రిజిస్ట్రార్ కేంద్రాలు అధిక ఆదాయాన్ని తెచ్చి పెట్టేవిగా ఉన్నాయి. ముఖ్యంగా నేషనల్ హైవేలతో పాటు వేగంగా విస్తరిస్తున్న నాయుడుపేట పట్టణ ప్రాంతాల చుట్టుపక్కల భూముల రిజిస్ట్రేషన్లు విస్తృతంగా జరుగుతున్నాయి. అక్కడి సబ్‌రిజస్ట్రార్



కార్యాలయాలను బంగారు బాతుగుడ్లుగా సిబ్బంది భావిస్తుంటారు. ప్రతి నెలా వారు ప్రభుత్వం ద్వారా పొందే జీతానికి రెట్టింపు ఆదాయం అదనంగా వస్తోంది. మున్సిపాలిటీలకు దగ్గరగా ఉన్న మండలాల్లో సైతం భారీగా భూముల ధరలు పలుకుతున్నాయి. నాయుడుపేట పట్టణం మున్సిపాలిటీ కావడం విశేషం, జాతీయ రహదారులను ఆనుకుని పెద్ద ఎత్తున వ్యాపార కేంద్రాలు వెలుస్తున్న కారణంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కొన్నిచోట్ల చెరువు ఎఫ్ టీ ఎల్, డీపట్టా భూములు సైతం రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లోని డాక్యుమెంట్ రైటర్లకు ఆదాయం 'మూడు పూలు.. ఆరు కాయలు'గా లభిస్తోంది.

**యథేచ్ఛగా వసూళ్ల దందా...** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఎన్నో ఏళ్లుగా తిష్టవేసిన డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్లలో చక్రం తిప్పుతున్నారు. వారికి ఎలాంటి లైసెన్స్ లు లేవు. ఎలాంటి నియంత్రణ లేదు. డాక్యుమెంట్ రైటర్లు తయారు చేసి ఇచ్చిన డాక్యుమెంట్లనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది అంగీకరిస్తున్నారు. రైటర్లు తయారు చేసే ఒక్కో డాక్యుమెంట్ కు రూ.10వేల నుంచి రూ. 20వేల వరకు వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లందరూ సిండికేట్‌గా ఒకటే రేటును నిర్ణయించుకుని వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్ తయారీకి ఎంత తీసుకోవాలనే విషయమై ప్రభుత్వ నిర్ణయమేది లేదని రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు తెలియజేస్తున్నాయి. పైగా రైటర్ల వ్యవస్థ అనధికారం కావడంతో వసూలు చేసే చార్జీలపై నియంత్రణ లేదు. రైటర్లు కొత్తగా డాక్యుమెంట్ తయారు చేసేదేమీ లేదు. కంప్యూటర్లలో పొందుపరిచి ఉన్న డాటానే మార్చి పావుగంటలో డాక్యు మెంట్ రేడీ చేసి చార్జీలు వసూలు చేస్తున్నా రు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఎవై నా సమస్యలుంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బందికి కాసుల పండుగే. ఇలాంటి వాటికి రూ.50 వేల నుంచి రూ.లక్షల వరకూ వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. పలు సందర్భాలలో డాక్యుమెంట్లు సరిగా ఉన్నా ఏదో సమస్య సృష్టించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పెండింగ్ లో పెడుతున్నారు. డబ్బు ముడితే కానీ అవి కదలవు. ఈ డబ్బును కూడా డాక్యుమెంట్ రైటరే వసూలు చేసి కార్యాలయ సిబ్బందికి అందజేస్తున్నట్లు సమాచారం. బహిరంగంగా ఈ కాసుల దందా సాగుతున్న ఏసీబీ అధికారులు మాత్రం ఇటువైపు తొంగి చూడడంలేదు.

**కార్యాలయాల మాటునే డాక్యుమెంట్ రైటర్లు...** నాయుడుపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు పెద్దఎత్తున దుకాణాలు తెరిచారు. వీరిలో చాలా మంది అధికారులు, క్రయవిక్రయదారులకు దళారులుగా మారి, అక్రమ వసూళ్లకు తెరలేపారు. కొందరు డాక్యుమెంట్ రైటర్లు ఏకంగా సబ్ రిజిస్ట్రార్లే తమకు అనుకూలమైన కొందరు రైటర్ల ద్వారా ఈ తరహా దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**రోజూ వందల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు...** నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రోజూ వందల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు సాగుతున్నాయి. అదేస్థాయిలో వసూళ్లూ సాగుతున్నాయి. సాధారణంగా డాక్యుమెంట్ రైటర్ ఒక రిజిస్ట్రేషన్ దస్తావేజు తయారు చేసేందుకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు వసూలు చేస్తున్నారు. అనధికారికంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి ఇవ్వాలంటూ సెంటు, ఎకరాలు, ప్లాట్ల ప్రకారం లెక్కగట్టి మరీ వేలల్లో వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు ఏకంగా అసైన్డ్ భూములు,అనుమతిలేని వాటిని సైతం అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, రూ.లక్షలు గడించారనే ఆరోపణలూ లేకపోలేదు. నాయుడుపేట రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు చెప్పిందే వేదం అన్న విధంగా వ్యవహారం నడుస్తోంది. అక్రమ రిజిస్ట్రేషన్లు కూడా ఆ ప్రాంతాల్లో అధికంగా జరిగినట్లు ఆశాఖ వర్గాల ద్వారా తెలిసింది. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చింతవరం కెనరా బ్యాంక్‌లో లోన్ల స్కాం?

(మొదటిపేజీ తరువాయి)

ఏమిటో అర్ధమవుతుంది. చింతవరం కెనరా బ్యాంక్ మేనేజర్ వ్యవహారశైలి విషయంలో కూడా కస్టమర్లు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోకపోతే బ్యాంక్ యాజమాన్యంపై ప్రజలు నమ్మకం కోల్పోయే పరిస్థితి వస్తుంది.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై డ్రగ్స్‌పై జూమ్ మీటింగ్

**వాకాడు, మేజర్‌న్యూస్:** సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థులతో ఫైబర్ నేరాలపైన, డ్రగ్స్, లైంగిక వేధింపుల పైన అవగాహనపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జూమ్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ జూమ్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సాంఘిక దురాచారాలకు దూరంగా ఉండాలని, ప్రధానంగా డ్రగ్స్, గంజాయి, మహిళలు వేధింపులు, సైబర్ నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని జూమ్ మీటింగ్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ హిత బోధ చేశారు. ఈ జూమ్ మీటింగ్‌లో వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ పిజీ కళాశాలలో సైన్స్ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలోని జీవన రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు సైన్స్ సంబంధించిన వివిధ నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థినులను ఇలాంటి నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా వారిలోని సృజనాత్మకతను బయటకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవ రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్లు వై.శిరీష, టి కే పద్మజ, ఎస్ వరలక్ష్మి, సీనియర్ అధ్యాపకులు, ఉమారాణి, భువనేశ్వరి దేవి, కె.పి పద్మజ, వసుధ, వై సునీత, ఇతర అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## జనసేనలోకి వేణుగోపాలుడు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంటారని పుంగనూరు ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్య మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉండాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ శాఖను నిర్వహిస్తూ దేశంలోనే అత్యంత ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో కృషి చేస్తున్న విషయం తన మదిలో ఉన్నట్టు వేణుగోపాల్ రెడ్డి పలు సందర్భాల్లో తన మిత్రులు, శ్రేయోభిలాషుల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. అంతేకాకుండా గత ప్రభుత్వం పంచాయతీల నిధులను కూడా పక్కదారి పట్టించి గ్రామాల్లో అభివృద్ధి జరగకుండా అడ్డుకున్న విషయాన్ని పలువురు సర్పంచులు తన వద్ద ప్రస్తావించినట్లు వేణు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీలు పటిష్టంగా ఉండాలనే లక్ష్యంతో నిధులు మంజూరు చేసి పంచాయతీలకు ఊపిరి పోచారనితెలిపారు. ప్రస్తుత ప్రజాస్వామ్య దేశంలో విలువలకు కట్టుబడి ఉన్న పార్టీలో తాను చేరినందుకు సంతోషంగా ఉందని వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వేణుగోపాల్ రెడ్డి తో పాటు జనసేన మండలాధ్యక్షుడు విరుపాక్షి, పి ఓ సి చిన్న రాయల్, టౌన్ ప్రెసిడెంట్ గాజులు నరేష్, ఎన్.వి.ఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి, సోమల మండల అధ్యక్షుడు నాగభూషణం, పీలేరు నాయకులు పాముల హరి, పుదిపట్ల మహేష్, చిన్న తదితరులు ఉన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో అందరూ ఊహించిన విధంగానే ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత, యువ పారిశ్రామికవేత్త వేణుగోపాల్ రెడ్డి జనసేన పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న కాలంలో పుంగనూరు రాజకీయాలలో జనసేన గెలుపు ఓటములను నిర్దేశించే పార్టీగా వేణుగోపాల్ రెడ్డి నేతృతంలో రాటు తేలుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పుంగనూరు నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. తాజాగా అదే నియోజక వర్గం నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి అంచలంచలుగా ఎదిగి జనసేన జెండా పట్టుకున్నారు. పుంగనూరు ప్రజలు వేణుగోపాల్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ జనసేనలో చేరినందుకు పుంగనూరులో వేణుగోపాల్ రెడ్డి మిత్రులు, ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్వీయూలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎంతోమందిని విద్యావంతులు చేసి దేశానికి అందించిన ఎస్వీయూనివర్సిటీలో విద్యార్థుల సౌకర్యార్థం స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం రాయలసీమ అధ్యక్షులు భార్గవ్ సాయి కోరారు. ఈ మేరకు సోమవారం యూనివర్సిటీ రిజిస్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. భార్గవ్ సాయి మాట్లాడుతూ వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.

అలాగే స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రిజిస్టర్ వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నారాయణమూర్తి తెలిపారు. మాట్లాడుతూ అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను విద్యారంగంలో సాధించాల్సిన ప్రగతికి మూలం విద్యార్థులే కారణమని, విద్యార్థులు విద్య వైద్య ఆరోగ్య శాస్త్ర వైజ్ఞానిక రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే విద్యార్థులు స్వయంకృషితో సొంత మేధాశక్తితో ఆలోచిస్తూ విజ్ఞానాన్ని పొంది జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే తెలుగు విభాగాధిపతి డా. చంద్రబాబు మాట్లాడుతూ తాను అర్జించిన విద్యను దొంగలు దోచుకోలేరని పంచేకొద్దీ పెరిగే ఒక అక్షయపాత్ర విద్య అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు డా గొర్రెల నాగరాజు, డా.సుదర్శనం, డా గణేష్ తదితర అధ్యాపక అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ఆజాద్‌కు నివాళులర్పించడం జరిగిందని తెలిపారు.



## శానిటేషన్ పనులు చేయిస్తున్న కార్యదర్శి మణి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం డెంగీ వ్యాధి వ్యాపించింది అంటూ సమా చారం రావడంతో సోమవారం రేణిగుంట పంచాయతీ కార్యదర్శి మణి సిబ్బంది పట్టణంలోని అన్నదాన సత్రం వీధిలో కాలువలు పరిసర ప్రాంతాలు చెత్తను తొలిగించి బ్లీచింగ్ పౌడర్‌తో శానిటేషన్ పనులు చేపట్టారు.

## అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలో బోడిపాటివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పులిచెర్ల ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష తెలిపారు. ఓసి కేటగిరి వారు అర్హులని అన్నారు. 10వ తరగతి పాస్, ఆ గ్రామ పరిధిలోని స్థానిక వివాహిత అయిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థి వయసు 21నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అర్హులైన వారు పులిచెర్ల ఐడిపిఎస్ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

## నేడు హిమజా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరులోని హిమజ డిగ్రీ కళాశాలలో నవంబర్ నెల 12వ తేదీ మంగళవారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నటు, ఈ డ్రైవ్‌లో ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ అనే సంస్థ పాల్గొంటుందని కళాశాల చైర్మన్ ఎం సురేంద్ర రాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.లోకనాథంలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలని, వారు 2021-22, 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలలో ఉత్తీర్ణులైన వారు అర్హులు అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాల కొరకు 9440799409, 9866450460, 9885835494 నెంబర్లలను సంప్రదించాలాన్నారు.

## రైతుకు పెట్టుబడి సాయం అందజేయాలి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఎన్నికల సందర్భగా ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రైతాంగానికి



పెట్టుబడి సాయం రూ.20వేలు అందజేస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలు చేయక పోవడం దుర్మార్గమని ఏపీ రైతు సంఘం నేత, టీ.జనార్దన్, పేర్కొన్నారు. రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతిలో డా.టి. జనార్ధన్, బెల్లంకొండ శ్రీనివాసులు, తవనంపల్లెలో రైతుసంఘం కార్యదర్శి కె..మునిరత్నం నాయుడు, నగరిలో రైతు నాయకులు భాస్కర్ రెడ్డి,మునిరత్నంరెడ్డి, వేలన్లు తహశీల్దార్లకు వేర్వేరుగా వినతి పత్రాలు అందేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకే రైతాంగం ఓట్లు వేసి చంద్రన్నను గెలిపించారని నేడు హామీలు మరిచిపోవాలనుకుంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. పెట్టుబడి సాయం 13,500 నుండి 20వేలకు పెంచి రైతన్నని ఆదుకుంటామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లాలో కరువు మండలాల ప్రకటనలో వివక్ష తగదని తీవ్ర వర్షాబావ పరిస్థితులలో పదమటి మండలాలు మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో రైతు నాయకులు కృష్ణదేవరాయలు, చిన్న సామి నాయుడు, చలపతి, నగరిలో భాషా, రాజేంద్ర, తవనం పల్లెలో బాలకృష్ణమ నాయుడు, గోపి,రాజేంద్ర బాలరాజ, రామచంద్ర, పాల్గొన్నారు.

## ఘనంగా టీటీడీ విద్యుత్ విభాగం ఆయుధపూజ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల గోగర్భం డ్యామ్ వద్ద టీటీడీ విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో



సోమవారం ఆయుధపూజ ఘనంగా జరిగింది. టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. సబ్ స్టేషన్, ట్రాన్స్ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, డిఇ ఎన్.చంద్ర శేఖర్, డిప్యూటీ ఇంజనీర్ వాణి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నెలవలకు మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంను సోమవారం ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి పరామర్శించారు. నెలవల సుబ్రహ్మణ్యం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న వాకాటి నారాయణరెడ్డి నెలవల నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. నెలవల సుబ్రహ్మణ్యం పూర్తి ఆరోగ్యంగా కోలుకొని



ప్రజాక్షేత్రంలోకి రావాలని వాకటి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి, ఎస్‌జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే

**వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి రూ.17 కోట్ల 82 లక్షల 50వేలు మంజూరు**
**అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రకటించిన ముఖ్యమంత్రి**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజక వర్గాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చి దిద్దుతానని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీడీ నెల్లూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే థామస్ నిధులను మంజూరు చేపించుకోవడంలో కృతకృతులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి జీడీ నెల్లూరు అభివృద్ధికి శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ప్రతిపాదనలు తీసుకెళ్లారు. ప్రతిపాదనలకు రాష్ట్ర ముఖ్యమంత్రి బడ్జెట్ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో వెదురుకుప్పం మండలంలో వెదురుకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత ప్రభుత్వంలో మంజూరైనప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో గంగాధర నెల్లూరు శాసనసభ్యులు థామస్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి సోమవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో 17కోట్ల, 82లక్షల, 50వేల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు జలాశయాలను ఆధునీ కరించాలనిఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.. దీంతో జిల్లాలో గంగాధర నెల్లూరు శాసనసభ్యులు అభివృద్ధి నిధులు మంజూరు చేపించుకోవడంలో ముందు వరసలో ఉన్నారు. ఏది ఏమైనా నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని పలువురు ఎమ్మెల్యేను అభినందించడం కొసమెరుపు

## వేగంగా పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం

**నగర పాలక సంస్థ కమిషనర్ పి.నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార



వేదిక ద్వారా అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించాలని, పరిష్కరించదగిన వినతులను వేగంగా పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతరలో బాలుడి తలకు గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** దొడ్డిపల్లి జాతరలో బాలుడి తలకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది రామసముద్రం కు చెందిన 8వ తరగతి చదువు తున్న రామాంజులుకుమారుడు ఆకాష్(13) కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం జాతరకి వెళ్ళాడు ఆకతాయిలు ఆకాశ పై రాళ్లు విసరడంతో తలకు గాయాలయ్యాయి. గాయపడిన అతన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులు, కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం

**నగరి, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు



కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా 26న ఆందోళన కార్యక్రమాలు జరగనున్నది అందులో భాగంగా సోమవారం ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నగరి మండల తహసిల్దార్ ద్వారా వినతి పత్రాన్ని సమర్పించారు. ఏఐటి యుసి నగరి నాయకులు వి.వేలన్, షబ్బీర్ భాష,లు మాట్లాడుతూ 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, ప్రజల సమస్యల పట్టల్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కోటీశ్వరులు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ సామాన్య, మధ్య తరగతి ప్రజలను రైతులను కార్మికులను సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు రైతులు, కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో మోడీకి తగిన శాస్తి జరుగుతుందని దుయ్యబట్టారు. 2024 ఎన్నికల్లో సందర్భంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడికి సహాయం అందించాలని, రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తికి అవసరమైన నిధులను జరిగే బడ్జెట్లో కేటాయించి సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటినికి రాష్ట్ర ప్రభుత్వం మే పంటల బీమాను ప్రభుత్వమే భరించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు తాసిల్దార్ స్పందిస్తూ మీవిచ్చిన ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నగరి నాయకులు షబీర్ భాష, రాజేంద్రన్, ఇంద్ర, భాస్కర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా రహదారులు... అదమరిస్తే అంతే సంగతులు

**ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు**
**పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు**
**అధ్వానంగా మారిన రోడ్లకు మోక్షమెప్పుడో..?**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** గుంతలమయంగా మారిన రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎదురుగా వచ్చే గుంతలను గుర్తించక ప్రమాదాల బారిన పడుతున్నారు. సూళ్లూరుపేట పట్టణంలోని హెూలీ క్రాస్ నుండి లలితా గోల్డ్ షాపు వరకు ఆర్అండ్ బి రహదారులు గుంతలు పడి అధ్వానంగా మారాయి. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెల కొందని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధ్వానంగా తయారైన రహదారులకు మోక్షం ఎప్పుడోనని సూళ్లూరుపేట పట్టణ ప్రజలు పేర్కొం టు న్నారు. రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి అధ్వానంగా మారి ద్విచక్ర వాహనాలు కూడా తిరుగలేని పరిస్థితి దాపురించింది. అయినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తక్ష ణమే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు 'మమ్ములను గెలిపించండి వాహనదారులకు 'ప్రజలకు



ఇబ్బంది లేకుండ చిది లమైన రోడ్లును బాగు చేస్తాం అని చెప్పి డం నాయకులకు అలవాటే కాని ఎన్నికల తరువాత అంతా తూచ్ అంటారు. గత ప్రభుత్వంలో వర్షాకాలంలో బహ్మంగారి మఠం సమీపంలో నివాసాలు ఉన్న మహిళలు నీళ్ళల్లో దిగి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. ప్రభు త్వం మారింది. దేశం పార్టీ అధికారంలోకి వచ్చి 150రోజులు గడిచి పోయింది. కాని ఈరోడ్డు రోజు రోజుకి చిద్రమై పోయింది. ఇకనైనా ప్రజాప్రతినిధులు 'సంబందిత అధికారులు చొరవ తీసుకుని ఈ రోడ్డుకి మోక్షం కలిగించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

**CHANGE OF NAME**
I, PEDDAREDDY GARI SANTHI KUMARI, (Old Name) R/o,16-1-187, Upstairs, Karnala Street, Nethaji Road, Tirupati, DT AP. Have Changed My Name and Sur Name As GADHI REDDY GARI SANTHI (New Name), W/O GADHI REDDY GARI SUNDARARAMI REDDY

## మంచి ప్రభుత్వం.. ప్రజల మంచి కోరే బడ్జెట్

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లోనూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశం అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మంచి ప్రభుత్వం.. ప్రజలకు మంచి కోరే బడ్జెట్ ను.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఉన్నత విద్య, ఆరోగ్య రంగం, పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి శాఖ, రవాణా, హౌసింగ్, పరిశ్రమలు, ఇరిగేషన్ శాఖలకు గతంలో కన్నా ఎక్కువ నిధులు కేటాయించారన్నారు. సంక్షేమ శాఖలు, నైపుణ్య అభివృద్ధి సంస్థకు అధిక కేటాయింపులు చేపట్టడం ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొందించి, విద్యా, ఉపాధి, సంక్షేమ రంగాలను గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. వ్యవసాయ, విద్యుత్ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు బడ్జెట్ రూపకల్పనలో ప్రజలకు మంచి జరిగాలా మంచి బడ్జెట్ ను రూపొందించారని కొనియాడారు.



## యల్లమంద ఘటనలో..

# మైనర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** యర్రవారి పాళెం, యల్లమంద గ్రామ ఘటన పై పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి ఆధారాలతో బాలికను విచారించగా బాలికపై అత్యాచారం జరగలేదు అని తేలిందని" జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. పదవ తరగతి చదువుతున్న బాలుడు, బాలిక స్నేహితులని, ఈ నెల 4వ తేదీ సాయంత్రం ముందుగానే అనుకున్న ప్రకారం స్కూల్ నుండి ఇంటికి వెళ్ళు మార్గంలో కలుసుకున్నారు. అక్కడ ఆలస్యం కావడంతో, తమ తల్లిదండ్రులు తమను వెతుక్కుంటూ వస్తున్నారని తెలుసుకున్న వీరు పథకం ప్రకారం తమ తల్లితండ్రుల వద్ద తమ వ్యవహారాన్ని కప్పిపుచ్చాలనే ఉద్దేశ్యంతో తనపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముసుగు వేసుకుని ఒక మోటారు సైకిల్ పై వచ్చి దాడి చేసినారని, తల్లిదండ్రులతో చెప్పడంతో తరువాత తల్లిదండ్రులు ఆ అమ్మాయిని యల్లమంద ప్రాథమిక వైద్య కేంద్రం కు తీసుకొని వెళ్ళారు. అదే సమయంలో పోలీసు వారికి అందిన సమాచారంపై స్థానిక యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ యస్.ఐ, మహిళా కానిస్టేబుల్ సిబ్బంది, భాకరాపేట సి.ఐ సత్వరమే అక్కడికి చేరుకున్నారు. ప్రాథమిక వైద్య కేంద్రంలో ఉన్న మహిళా నర్స్, డాక్టర్ వారి సహకారంతో ప్రాథమిక సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నించారు. తదుపరి ఉత్తమ చికిత్స నిమిత్తం, వైద్య పరీక్షల నిర్ధారణ నిమిత్తం బాలికను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో సహా తిరుపతిలోని మెటర్నిటీ హాస్పిటల్ కు బాలికను తరలించి అప్పటికప్పుడే వైద్యులతో తగిన నిర్ధారణ పరీక్షలు చేయించారు. అనంతరం మహిళా డీఎస్పీ, తహసిల్దార్, మహిళా పోలీసులు ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో, ల సమక్షంలో బాధితురాలిని విచారించి బాలిక యొక్క స్టేట్మెంట్ రికార్డు చేసి కేసు నమోదు చేశారు. విచారణలో తన స్నేహితుడు అయిన అబ్బాయిని కాపాడాలి అనే ఉద్దేశంతోనే ఈ విధంగా బాలిక కట్టుకథ చెప్పినట్లు తేలింది. తనను మందలిస్తారనే భయంతో బాలికే, తల్లితండ్రులు వచ్చేది గమనించి తన చేతికి ఉన్న గాజులతో తానే గాయం చేసుకోని ఎవరో ముసుగు వేసుకున్న వ్యక్తులు దాడి చేసి మత్తు మందు తాగించినారని వెల్లడించింది. అదేవిధంగా తల్లితండ్రులను నమ్మించింది. బాలిక వాంగ్మూలం ఆధారంగా తన తోటి విద్యార్థి, స్నేహితుడు అయిన మైనర్ అబ్బాయిని అదుపులోకి తీసుకొని, జువైనల్ హెూమ్‌కు తరలిస్తున్నాము. ఇదీ జరిగిన వాస్తవం. పోలీసులు ఎన్నో ఆటంకాలు ఎదురైనా సంయమనంతో దర్యాప్తు నిర్వహించి కేసును ఛేధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవి మనోహర చారి శాంతిభద్రతలు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, యర్రా వారి పాలెం పోలీసులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజూ పక్కాగా చేపట్టాలి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆరోగ్య శాఖ విభాగం అధికారులను ఆదేశించారు. గతవారం పి.జి.ఆర్.ఎస్. లో వచ్చిన వినతుల పరిష్కారం, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా నిర్వహించాలని అన్నారు. అన్ని వీధుల్లోకి వాహనాలు నిర్దిష్ట సమయంలో వెళ్లేలా, వాహనంతో పాటు శానిటరీ సెక్రటరీ వెళ్లేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహనాలు మరమ్మతులు గురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఉదయం ముందుగా జి.వి.పి. (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్) శుభ్రం చేయాలని అన్నారు. ఎక్కడైనా చెత్త సేకరణ జరగలేదని ఫిర్యాదులు అందితే ఆ ప్రాంతంలో సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పన్నుల వసూళు ఆలస్యం చేస్తున్నారని, సకాలంలో వసూలు చేయాలని అన్నారు. ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చిన వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో వేగం



పెంచాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని డైవైడర్ల లో మొక్కలు పెట్టి పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాలని హార్టికల్చర్ ఆఫీసర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, సెక్రటరీ రాధిక, డిసిపి మాహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ ట్యాప్‌ల పంపిణీ చేసిన కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** సోమవారం జిల్లా సచివాలయం లోని నూతన సమావేశపు మందిరం నందు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల శాఖ ద్వారా ఎంపిక చేయబడ్డ అంగ వైకల్యం కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల అసిస్టెన్స్ కార్పొరేషన్ వారు ఒక్కొక్కటి రూ. 36,000 విలువ గల ల్యాప్ టాప్ లను ముగ్గురి విద్యార్థులకు అంద జేయడమైనది. ల్యాప్ ట్యాప్ లు పొందిన వారి వివరాలు సి.బి. వేద కృష్ణతేజ కాలేజీ నందు డిగ్రీ 3 వ సంవత్సరం, వి.జోష్ణ, సావిత్రమ్మ కాలేజీ నందు డిగ్రీ 3 వ సంవత్సరం,ఎం. ఆమని సావిత్రమ్మ కాలేజీ నందు డిగ్రీ 3 వ సంవత్సరం ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల శాఖ ఏడీ వై. శ్రీనివాసులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పొరంబోకు స్థలాలు ఆక్రమణకు గురికాకుండా కాపాడండి

**- 13 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కె. బాలసుబ్రమణ్యం**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ 13 వార్డు ఎన్టీఆర్ కాలనీ గుట్ట పొరంబోకు స్థలంలో స్కూల్ స్థలానికి కేటాయించారని, ఆ స్థలాలు అక్రమణకు గురి అవుతున్నాయని 13 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కె. బాలసుబ్రమణ్యం పుత్తూరు తహసీల్దార్ వారికి గత నెలలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా పనులను ఆపించి తదుపరి కొన్ని నెలల తర్వాత యధావిధిగా పనులు కొనసాగుతున్నా పట్టించుకోలేదన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియపరిచినా కూడా ఏదో కుంటి సాకులు తెలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థలానికి సచివాలయం సెక్రటరీ సర్వే రిపోర్ట్స్, పట్టాలు లేకుండా విద్యుత్ సర్వీస్ కు అనుమతులు (ఎన్ ఓ సి )ఇవ్వడం చూస్తుంటే ఏ మేరకు అధికారులు కబ్జారాయుళుకు సహకరిస్తున్నారో తెలుసుకోవచ్చు అన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టిన తర్వాత ఇంటి పన్ను విధించిన తర్వాత విద్యుత్ శాఖ కనెక్షన్ ఇవ్వాలని, కానీ అలా కాకుండా సచివాలయం సెక్రటరీ, రెవెన్యూ సెక్రెటరీ, విలేజ్ సెక్రటరీ అందుకు నిదర్శనంగా ఉన్నారన్నారు. ఇకనైకైనా జిల్లా స్థాయి అతాధికారులు భవిష్యత్తులో గుడి,బడి, చెత్త పోయడానికి వున్న స్థలం, ఆట స్థలం, పార్కులు భూకబ్జాలు కాకుండా ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు.

## సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు అభ్యసించే విధంగా పుస్తకాలు తయారు చేసేందుకు సలహాలు ఇవ్వండి

**- ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు**



**పుత్తూరు, మేజర్ న్యూస్:** విద్యార్థులకు కాలానికి అనుగుణంగా ఉండి సులభమైన చదువుకునేందుకు వీలుండేలా పుస్తకాల తయారు చేయాలని పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు తెలిపారు. సోమవారం పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి నూతన పాఠ్యపుస్తకాలపై తెలుగు భాషోపాధ్యాయులకు ఒక రోజు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్య పుస్తకంలోని వివిధ అంశాలను విద్యార్థికి ఎలా నేర్పాలన్న అంశంపై సూచనలు, మెలకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, శిక్షణ ఇచ్చు ఉపాధ్యాయులు నరసింహులు, పాండురంగస్వామి, గంగాధరం తో పాటు, వడమాలపేట, పుత్తూరు, నారాయణవరం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎస్.సత్య నారాయణ ప్రమాణ స్వీకారం

**తిరుమల, మేజర్ న్యూస్:** రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ(ఎఫ్ఏసీ) మరియు కమిషనర్ ఎస్.సత్యనారాయణ టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అడిషనల్ ఈవో అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల ద్వారా అందే అర్జీలను తప్పకుండా పరిష్కరిస్తాం : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల ద్వారా అందే ప్రతి అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అర్థవంతంగా నాణ్యతగా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని రీ ఓపెన్‌కి తావు ఇవ్వరాదని, తప్పని సరి రీ–ఓపెన్ అయిన ప్రతి అర్జీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లాలోని పలు శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన అర్జీల పరిష్కారం, రీ ఓపెన్ ఫిర్యాదుల పై వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సమస్య పరిష్కార నిమిత్తం వచ్చే ప్రజల అర్జీలను ఎప్పటికప్పుడు డివిజన్, మండల అధికారులు తాసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు ఎండార్స్మెంట్ ఇవ్వాలని, అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్ళకుండా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను అర్జీదారునికి వివరిస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. అలాగే జిల్లాస్థాయిలో ప్రతి కార్యాలయమునకు వచ్చు అర్జీలను మండల స్థాయిలో కార్యాలయాలకు సోమవారం నాడు వచ్చే అర్జీలే కాకుండా ప్రతిరోజు వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆర్డీవోలకు మునిసిపల్ కమిషనర్లకు, తాసిల్దార్లకు, ఎంపీడీవోలకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోలు, ఎంపీడీవోలు జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ విక్రయ దారుల గుండెల్లో గుబులు

**- తూనికలు, కొలతల శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు**
**- 30 కేసులు నమోదు**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** నగరంలో తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడుతూ అక్రమంగా వ్యాపారం చేస్తున్న పలు దుకాణాలపై చిత్తూరు లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్ స్పెక్టర్ దివ్య ఆధ్వర్యంలో జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు . సోమవారం ఉదయం తిరుపతి లీగల్ మెట్రాలజీ శాఖ డిప్యూటీ కంట్రోలర్ జివి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాలోని పలమనేరు, తిరుపతి తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ల సహకారంతో చిత్తూరు ఇన్స్పెక్టర్ దివ్య తమ సిబ్బందితో కలిసి చిత్తూరు నగరంలోని పలు దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో తూనికలు, కొలతలలో మోసాలకు పాల్పడుతున్న దుకాణాలపై 30 కేసులు నమోదు నమోదు చేశారు. ఇందులో వంట నూనెపై 1 కేసు, స్థానిక చేపల మార్కెట్‌లో 5, చికెన్ షాపులపై 4, కిరాణా ఫ్యాన్సీ షాపులకు సంబంధించి 7, బియ్యం వర్తకులపై 8, హార్డ్ వేర్ షాపులపై 3 తోపాటు ఎలక్ట్రికల్స్ షాపులలో మోసాలకు పాల్పడుతున్న వారిపై 2 కేసులు





నమోదు చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్ స్పెక్టర్ దివ్య మాట్లాడుతూ 26 కిలోల బియ్యం బస్తాలో ఒక కిలో తక్కువ బియ్యం ఉండడం, 20 కిలోల చేపల బరువులో రెండు కిలోలు బరువు చేపలు తక్కువ ఉండడంతో పాటు పలు దుకాణాల్లో తూనిక రాళ్ల వెనుక వైపు లీగల్ మెట్రాలజీ శాఖ ముద్రలు లేకపోవడం వంటి అవకతవకలు తమ తనిఖీల్లో బయటపడిందన్నారు. వర్తకులు తూనికలు, కొలతల శాఖ మార్గదర్శకాలు సూచనల ప్రకారమే విక్రయాల కొనసాగించాలని సూచించారు. అలా కాదని మోసాలకు పాల్పడితే శాఖా పరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిత్తూరు పరిధిలో తూనికలు కొలతలపై జరిగే మోసాలను తన సెల్ నంబర్ 9398158259 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. తనకు అందిన ఫిర్యాదులపై తప్పకుండా చర్యలు చేపడతానని ఇన్‌స్పెక్టర్ దివ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, పలమనేరు లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్లు కె మల్లేశ్వర్, హెచ్ రమాదేవి చిత్తూరు, పలమనేరు, తిరుపతి తూనికలు, కొలతల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నైకి అక్రమంగా క్వార్జ్ రాయి తరలిస్తున్న టిప్పర్ సీజ్

**- పోలీసుల అదుపులో డ్రైవర్, ముగ్గురు యాజమానులు**
**- వివరాలు వెల్లడించిన సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ**

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బీవీ పాలెం చెక్ పోస్టు నందు అక్రమంగా తెల్ల క్వర్జ్ రాయిని గూడూరు నుండి చెన్నైకి తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్, యాజమాన్యాన్ని ఎస్సై కె కొండప్ప నాయుడు అదుపులోకి తీసుకున్నారు. సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు



నాయుడుపేట డిఎస్పి జి చెంచు బాబు పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ, తడ ఎస్సై మండలంలోని భీముని వారిపాలెం వద్ద జాతీయ రహదారిపై ఇసుక, క్వార్జ్ అక్రమ రవాణా నిరోధించడానికి సోమవారం తడ చెక్పోస్ట్ వద్ద ఇన్చార్జిగా ఉంటూ వాహనాలు తనిఖీలు చేసి ఉండడంతో నాయుడుపేట నుండి వస్తున్న ఒక టిప్పర్ ఏపీ 04 యు బి 0663 నీ ఆపి లోడ్ ను తనిఖీ చేసి సదరు టిప్పర్ నందు ఉన్న క్వార్జ్ స్టోన్ లోడుతో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాగర్ కర్నూల్ ఈ ట్రాన్సిట్ ఫారం తో మల్లికార్జున మినరల్స్ లీజు పేరుతో గూడూరు ఎగుమతులు దిగుమతులు అను వారి ద్వారా తరలిస్తున్నట్లు గుర్తించి తగు చర్యలు నిమిత్తం తడ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు శ్లాఘనీయం: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు విద్యా వ్యవస్థలో, ముస్లిం మైనారిటీల సంక్షేమంలో శ్లాఘనీయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పీజీ ఆర్ ఎస్ హాల్ నందు మైనారిటీ సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి కార్యక్రమంలో జేసి శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ మొదటి విద్యా శాఖ మంత్రి గా పనిచేసి, గొప్ప విద్యా విధానానికి మంచి పునాది వేశారని, నిరక్షరాస్యత నిర్మూలనకు, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా దీర్ఘకాలిక



వ్యూహంతో విద్యా విధానాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. విద్యా వ్యాప్తికి పెద్ద ఎత్తున కృషి చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఎడి లక్ష్మీ నారాయణ, ఎస్డిసి దేవేంద్ర రెడ్డి, డీఎంహెచ్వో శ్రీహరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు : ఎస్పీ

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ 75 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని ఎస్పీ జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవిమనోహర ఆచారి శాంతిభద్రతలు పాల్గొన్నారు

## ఎన్‌సిడిసిడి ట్రైన్ పరిశీలించిన అడిషనల్ డిఎంహెచ్వో

**యాదమరి, మేజర్ న్యూస్:** ఎన్‌సిడిసిడి ట్రైల్ సర్వేను పరిశీలించిన అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ వెంకటప్రసాద్. ఈనె ల 14వ తేదీ నుండి ప్రారంభంగా నున్న ఎన్ సి డి సి డి సర్వేకి ముందస్తుగా యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోడిగుట్ట గ్రామంలో ట్రైల్ సర్వే సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటప్రసాద్ తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే లో ఏదైనా లోటుపాట్లు తలెత్తుతాయేమోనన్ను ఉద్దేశంతో ముందస్తుగా కోడిగుట్ట గ్రామంలో సర్వేను ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. డేటా ఆన్లైన్లో అప్డేట్ చేయడంలో ఏదైనా ఇబ్బందులు వస్తాయా సర్వే ఎలా నిర్వహించాలి అనేదానిపై చైత్ర స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించే నిమిత్తమే ఈ సర్వేను ప్రారంభించినట్లు డాక్టర్ వెంకట ప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో యాద మరి సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు నూతన బస్సు సర్వీసులు

**- ఏపీఎస్ఆర్‌టిసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం**

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలోని సోడిగానిపల్లి పంచాయతీ తిమ్మనాయని పల్లి గ్రామానికి నూతన బస్సు సర్వీస్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఎస్ఆర్‌టిసి వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, మండల అధ్యక్షులు బాబు నాయుడు చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ టి సి వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశా నుసారం ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు అన్నిటికి కూడా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించి నాపై నమ్మకం ఉంచి నాకు ఆ పదవిని కట్టబెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రుణపడి ఉంటానని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ప్రతి గ్రామానికి కూడా బస్సు సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మండల అధ్యక్షులు బాబు నాయుడు మాట్లాడుతూ తాను నాయకత్వం వహిస్తున్న మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి కూడా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని ప్రతి గ్రామం కూడా అభివృద్ధి దిశలో నడిచే విధంగా కృషి చేస్తాన్నారు. ముఖ్యంగా గతంలో టిడిపి ప్రభుత్వం హయంలో గుడిపల్లి మండలంలో ప్రతి గ్రామానికి కూడా బస్సు సర్వీసు కల్పించిందని కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ఉన్న బస్సు సర్వీసులను నిలిపివేసి ప్రజలకు బస్సు సౌకర్యాలను అందుబాటులో లేకుండా చేశారన్నారు. కాబట్టి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో తన నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబు నాయుడు తిరిగి ప్రతి గ్రామానికి కూడా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సంకల్పించడంతో ఈరోజు ప్రతి గ్రామానికి కూడా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు బేటప్ప నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ భవాని చంద్రశేఖర్, కుప్పం మాజీ సర్పంచ్ వెంకటేష్, సీనియర్ నేతలు గోపి, సోడిగానపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లాలో 71 వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ముద్రించిన గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు తిరుపతి జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ ఈ కార్యక్రమంలో ఎస్.లక్ష్మి, జిల్లా సహకార అధికారి, తిరుపతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్స్ మద్ది పట్ల వెంకటరమణ, పెంచలయ్య, రవీంద్రనాథ్, కె.సుధాకర్, కో-ఆపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదిగా హైకోర్టులో ప్రమాణస్వీకారం చేసిన దాసరి నిరంజన్



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని అందుకే న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హైకోర్టు న్యాయవాది దాసరి నిరంజన్ అన్నారు. మండలంలోని గ్రద్దగుంట గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి న్యాయవాది దాసరి నిరంజన్ ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు న్యాయ వాదిగా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను రాజకీయాల్లో రాణిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. తన జీవి తాన్ని ప్రజా సంక్షేమం కోసం, ప్రజల మేలు కోసం, మరింత రెట్టింపు స్థాయిలో సేవలు అందించాలన్న ఉద్దేశంతో న్యాయ శాస్త్రంలో పట్టా పొంది ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేశానని అన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు న్యాయవాది మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు మంచి సేవలందించి మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తాను మొదటి దశ నుండి ఇప్పటివరకు ఎంతో మద్దతు తెలియజేస్తున్న వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



: ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**నగరి, మేజర్‌న్యూస్:** వివిధ అనారోగ్య కారణాల రీత్యా హాస్పిటల్ నందు వైద్య ఖర్చులు గాను నగరి నియోజకవర్గంలో ఏడుగురికి రూ.5,72,749ల చెక్కులను సంబంధించిన బాధితులకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అందించారు.

## మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని నరహరిపేట ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఢిల్లీ బాయ్, ప్రధానోపాధ్యాయులు ఖాతూంబి మధ్యాహ్న భోజనం పథకాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ బాయ్ మాట్లాడుతూ మెనూ ప్రకారమే పిల్లలకు భోజనాలు అందించాలన్నారు. అలాగే నాణ్యత విషయంలో రాజీ పడకూడదన్నారు. మధ్యాహ్న భోజనం పథకం పై తల్లిదండ్రుల ద్వారా ఎటువంటి ఫిర్యాదులు తమకు రాకూడదన్నారు. అనంతరం మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణంలోని పరిశుభ్రత ను పరిశీలించారు. వీరితో పాటు వైస్ చైర్మన్ సతీష్, కమిటీ సభ్యులు ప్రియా, దేవి, వాసంతి, రాజకుమార్, నాగరాజు, ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ డైరెక్టర్‌ని కలిసిన చైతన్య రాయల్



**పుంగనూరు, మేజర్ న్యూస్:** ఏపీఐఐసీడైరెక్టర్‌గా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మైఫోర్స్ మహేష్‌ని మదనపల్లె పార్టీ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, కలిశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు మండల ఉపాధ్యక్షుడు సుబ్బు, సింగిరిగుంట పంచాయితి అధ్యక్షుడు వెంకీ, దాములు పాల్గొన్నారు.

## కానూరులో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కానూరు పంచాయతీ నందు సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,సూళ్లూరుపేట నియోజకవర్గ రైతులు విభాగ ప్రధాన కార్యదర్శి వేంపల్లి వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ సభ్యత్వంలో చేర్పారు. ఈ కార్యక్రమంలో కొండూరు శేఖర్ రాజు, నెలవల ప్రసాద్ యాదవ్, కొండూరు ప్రసాద్ రాజు, సంక్రాంతి రాంచంద్రయ్య, నీదిగంటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్‌కు ఘన సన్మానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సి. హెచ్. యు. డి. ఎ )చైర్ పర్సన్ కటారి హేమలత నివాసానికి వెళ్లిన పలమనేరు బాస్ అధ్యక్షులు వి.ఎం రూపేష్, ఉపాధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్, కార్యదర్శి కోటీశ్వరులు, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు, నారప్ప, హరి, తదితరులు వెళ్లి ఆమెకు పూల బొకే అందించి శాలువా కప్పిసన్మానించినారు.

# పెంచిన కరెంటు చార్జీలు వెంటనే రద్దు చేయాలి

- తిరుపతి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు
- ఏపీఎస్పీ డీసీఎల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ధర్నా



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలోని ఏపీఎస్పీ డీసీఎల్ కార్యాలయం ఎదుట తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఇచ్చిన హామీలను నిల బెట్టుకోవాలనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఓట్ల కోసం ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చారన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఛార్జీలను పెంచమని ప్రకటించారని అయితే అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే మోయలేని భారం పేద, మధ్యతరగతి ప్రజలపై మోపారన్నారు. దాదాపు రూ. 6 వేల కోట్లు విద్యుత్ సర్దుబాటు చార్జీలను మోపడం దారుణ మన్నారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లని ముఖ్య పెట్టి పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని తెలియకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రజలపై మోయలేని భారాన్ని మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ముందు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడటం చూస్తుంటే ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా ఎన్డీఏ కూటమి వ్యవహరిస్తోంద న్నారు. అనంతరం 6000 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసీసీ బీసీ సెల్ కో ఆర్డినేటర్ మురళీకృష్ణ, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు చిత్తూరు శివశంకర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి లోకేష్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాని, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షులు స్వరూప్ నాయక్, జిల్లా బీసీ విభాగం మాజీ అధ్యక్షుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలోనే మైనారిటీల అభివృద్ధి

- జీజెయం చారిటబుల్ ఫౌండేషన్ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి సాధ్యమవుతుందని జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవ నాయుడు చెప్పారు. మాజీ విద్యాశాఖ మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని సోమవారం నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,400 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం, మండలాల్లో షాదిఖానాలను నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మాజీ మేయర్ కఠారి హేమలత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో "మంచి ప్రభుత్వం" నడుస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మైనారిటీ సంక్షేమ శాఖలు, వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ ద్వారా అందుతున్న, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి చిన్నా రెడ్డి వివరించారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా అధికార ప్రతినిధి వి.సురేంద్రకుమార్, గురజాల జీవన్, ముస్లిం మైనార్టీ పెద్దలు విస్తం షంశీర్, మౌలానా అన్వర్ హజరత్, మౌలానా షబ్బీర్ అహ్మద్, చిత్తూరు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు జాఫర్, ఫిరోజ్, అత్తు, అన్వర్, గౌస్ భాషా, మున్న, జిలానీ, రియాజ్, గౌస్ భకష్ తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ రెడ్డి పాత సంప్రదాయాలు కొనసాగించాలి

- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి విలేకరులు సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను మార్చేవిధంగా నేడు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా చేస్తున్న ఏడు గంగమ్మల జాతరనీ గతంలో జాతర చేస్తున్న జాతరఆలయ కమిటీ సభ్యులను తీసివేసి, కొత్తగా తెలుగుదేశం పార్టీ నాయకులు చెందిన వ్యక్తులను జాతర కమిటీ సభ్యులుగా వేయడం సమంజసం కాదని, అన్ని పార్టీలకు అతీతంగా పట్టణంలో అందరూ కలిసికట్టుగా ఏడు గంగమ్మలా జాతర నిర్వహించాలంటూ ఆయన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డినీ కోరారు. గ్రాప్ ప్రస్తుతం 22 రూపాయలు మార్కెట్ రేటు ఉండగా శ్రీకాళహస్తి దేవస్థానంలో ఉన్న గ్రాప్స్ 11 రూపాయలకే దేవస్థానం సిబ్బంది ఓ ప్రైవేటువ్యక్తికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని దీనిపై ఆలయ కార్యనిర్వాహణాధికారి పట్టణంలో ప్రజలకు సమాధానం చెప్పాలంటు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్లో నేడు గంజాయి కేజీలు కొద్దీ ఉందని. వీటిపై తిరుపతి జిల్లాఎస్పీ దృష్టి సారించి ఆయా పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే పోలీస్ స్టేషన్లో ఉన్న గంజాయిని గుర్తించవచ్చని ఆయన తిరుపతి జిల్లా ఎస్పీని కోరారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో విజయం సాధించాలి

**డక్కిలి, సూర్య న్యూస్ :** మండలంలో త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీచేసిన ప్రతి ఒక్కరు విజయం సాధించాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డిలు అన్నారు. సోమవారం వారు స్థానిక టీడీపీ కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ మద్దతు దారులే అన్నింట విజయ దుంధభి మోగించాలని చెప్పారు. అందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. సాగునీటి సంఘాలకు జరిగే ఎన్నికల్లో పోటీచేసే నాయకులతో చర్చించారు. వీలైనని సాగునీటి సంఘాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. సాగునీటి సంఘాల అభివృద్ధికి కృషిచేసే వారిని మాత్రమే స్థానిక శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు



డక్కిలి చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి కలపాటి విజ కుమార్, పులి జనార్ధనరెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షులు కిషోర్ నాయుడు, నాయకులు దందోలు రత్నాకరరెడ్డి, పోకూరు రమేష్, పాయ శం గోపాల్, పొట్టా మునెయ్య, అయ్యపరెడ్డి, చంద్రమౌళి, రాజా, ముద్దా మునిస్వామిరెడ్డి, శివ ప్రసాద్, పిపి చౌదిరి, వేముల నాగభూషణం నాయుడు, హరినాద్, కుమార్, సుభాష్ చంద్రబోస్, దందవోలు పెంచలరెడ్డి, ఆలూరు దామోదరనాయుడు, ఆలూరు సుబ్బరామానాయుడు, క లివేలయ్య, మునిక్రిష్ణయ్య, మేరగ రామయ్య, గరిటి చెంచయ్య, సంగనపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించండి

**-లేనిపక్షంలో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం**

**-వైసిపి ఎస్సీ సెల్ నేత కేశవులు హెచ్చరిక**




**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన మద్యం షాపుల కంటే మూడు రెట్లు బెల్టు షాపులు నెలకొన్నాయని,తక్షణం వాటిని పూర్తిగా నిర్మూలించాలని, లేనిపక్షంలో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వైసిపి నేత, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దామినేటి కేశవులు హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ..చంద్రగిరి నియోజకవర్గంలో అధికారికంగా 33 షాపులు ప్రభుత్వం కేటాయించింది అన్నారు.అయితే కూరగాయల షాపు ల్లాగా వీధి వీధికి బెల్టు షాపులు అనధికారికంగా కూటమినేతల ప్రోత్బలంతో 33 శాతం కమిషన్లు తీసుకుని ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు.మద్యం తాగే వాళ్లలో అధికంగా ఎస్సీ, ఎస్టీ బీసీ ప్రజలే ఉంటారన్నారు.పగలంతా కష్టపడి సాయంత్రం ఒక క్వార్టర్ మందు తాగి ఒళ్ళు నొప్పులు తగ్గించుకోవడం మామూలే.మద్యం షాపులు ఊరికి దూరంగా ఎక్కడో ఉంటే ఒక క్వార్టర్ తో సరిపెట్టుకుని ఉంటారని,ఇప్పుడు నివాస గృహాలకు దగ్గర్లో అందుబాటులో ఉండటంతో సంపాదించిన డబ్బు మొత్తం మద్యానికి ఖర్చు చేసి కాపురాలను నాశనం చేసుకుంటున్నారని వాపోయారు.ఈ బెల్ట్ షాపుల నిర్వహణలో కూటమి నాయకులతో అధికారులు కుమ్మక్కై వ్యవహరించడం సోచనీయమన్నారు. బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నిర్మూలించకపోతే మహిళలతో కలిసి అన్ని షాపులను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో వాసు, మోహన్ యాదవ్ పాల్గొన్నారు.

# రైల్వే క్వార్టర్స్‌లో అగ్నిప్రమాదం



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిధిలోని రైల్వే క్వార్టర్స్ పాత పెంకుటిల్లులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఎస్ఎఫ్ఓ శ్యాంబాబుతో కలిసి మంటల్ని అదుపు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో ఎటువంటి ప్రాణా నష్టం, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. ఎవరో ఆకతాయిలు నిప్పంటిచ్చినట్లు అనుమానం వ్యక్తం చేశారు.

# ఏపీ అసెంబ్లీ స్పీకర్‌తో ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత స్వతంత్ర సమరయోధుడు అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాళులర్పించిన కార్యక్రమంలో శ్రీ కాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కూరగాయలు స్టాల్ ఏర్పాటు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ శాఖ మండల సిబ్బంది స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్థానంలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో సాగుచేసిన కూరగాయల పంటలను ఆకుకూరలను స్టాల్లో ఉంచారు. ఈ స్టాల్ ను ఎంపీడీవో ఇందిరమ్మ, తాసిల్దార్ వెంకటరమణ ప్రారంభించారు. అనంతరం పలువురు కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఏం టీలు రంగయ్య , సుజాత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలను ఆకుకూరలను ఆహారంగా తీసుకోవడం ద్వారా చక్కని ఆరోగ్యమైన పొందుతామని చెప్పారు. ఇష్టాలను ప్రతి సోమవారం కొనసాగించినట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఎంటీలు, యూనిట్ ఇన్చార్జిలు, ఐసిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి ప్రభుత్వ పాఠశాలల ఆయమ్మ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షురాలుగా జయ కుమారి




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నూరు పంచాయతీ చెందిన జయ కుమారి ఏపీ ప్రభుత్వ పాఠశాలల ఆయమ్మగా రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల రెండవ రాష్ట్ర మహాసభలు ఏలూరులో జరిగిన సందర్భంగా రెండవసారి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ,ఎస్ జయకుమారికి చిత్తూరు నగర కమిటీ సమితి అభినందిస్తున్నది చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల ఆయమ్మల వర్కర్స్ యూనియన్ స్థాపించి వారి సమస్యల పైన, వారి జీతభత్యాల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించి న ఫలితంగా చిత్తూరు జిల్లాలో యూనియన్ బలోపేతం చేయడానికి కృషి చేసిన ఫలితంగా చిత్తూరు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వం ఆమె పని విధానాన్ని గుర్తించి ఏ పీ ప్రభుత్వ పాఠశాలల ఆయమ్మల వర్కర్స్ యూనియన్ కు, రాష్ట్ర అధ్యక్షురాలుగా జయకుమారిని ఎన్నుకోవడానికి ఏఐటియుసి నగర సమితి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపింది. చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆ యమ్మల వారి సమస్యల పైన, రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి మరింత కృషి చేయాలని తెలిపారు. దాసరి చంద్ర కార్యదర్శి రమాదేవివర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు అభినందించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**- నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు**



**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** సమాజంలో సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నా యని,వాటిని నివారించేం దుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్ర త్తలు తీసుకుంటూ పోలీసుల సూచనలు పాటించాలని సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని డిఎస్పి చెంచుబాబు తెలిపారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైబర్ క్రైమ్ వారోత్సవాలలో భాగంగా డీఎస్పీ, ఎస్సై శ్రీహరి బాబు సమక్షంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ మాట్లాడుతూ. సైబర్ క్రైమ్ మోసాలు ఎక్కువయ్యాయని, వాటిపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులలో చైతన్యం తీసుకొచ్చేందుకే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. సైబర్ క్రైమ్ జరిగిందని అనుమానం వచ్చిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు గురుంచి ముఖ్యంగా ఆన్లైన్ ఫ్రాడ్స్, ఓటీపీ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ లు, లోన్ అప్స్, మరియు స్మార్ట్ ఫోన్స్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదేవిధంగా పార్సెల్ మోసాలు, ఫేక్ వాయిస్ కాల్స్, ఫేక్ వాట్సాప్ కాల్స్, గూగుల్ సెక్యూరిటీ మీద, మెయిల్స్ మోసాలు, పాస్వర్డ్ మోసాలు, డిజిటల్ ఫుట్ ప్రింట్స్, క్రెడిట్ కార్డు మోసాలు, ఎటిఎం కార్డ్స్ మోసాలు, వాటి గురుంచి తీసుకోవల్సిన జాగ్రత్తలు మీద స్టూడెంట్స్ కి అవగాహన కల్పించారు. అదే సమయంలో తిరుపతి జిల్లా పోలీస్ వాళ్ళు ఇలా స్టూడెంట్స్ ని ఎన్నుకోవడానికి ప్రధాన కారణం, స్టూడెంట్స్ ఒక్కొక్కరు తలా పది మందికి ఈ విధమైన మోసాలు గురుంచి అవగాహన కల్పించాలి అనే ఉద్దేశం తోనే ఇలా స్టూడెంట్స్ ను ఎన్నుకోవడం ద్వారా ప్రజలు ఎవ్వరు ఇలా సైబర్ మోసాలు గురికాకూడదు అనే ప్రభుత్వఆశయం ను నెరవేర్చడం తిరుపతి జిల్లా ఎస్పీ ఉద్దేశం అని డి.ఎస్.పి చెంచుబాబు విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మసులుకో

**- టీడీపీ పట్టణ అధ్యక్షులు జి. విజయ్ కుమార్**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రెస్‌క్లబ్‌లో తెలుగుదేశం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిపై లేనిపోని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని ఇకనైనా వాటిని మాను కోవాలని హితు పలికారు. శ్రీకాళహస్తిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడు గంగమ్మలలు జాతర ఆలయ కమిటీ సభ్యులను మార్చే దిశగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి కార్యాచరణ చేస్తు న్నారని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చెప్పడం అవా స్తవమని తెలియజేశారు. శ్రీకాళహస్తి దేవస్థానంలో గత వైసిపి ప్రభు త్వం వైసీపీ నాయకులు ఏవిధంగా దేవస్థానం నిధులను దోచేశారు ప్రజలందరూ చూసి శ్రీకాళహస్తి పట్టణంలొ నాలుగు మాడ విదల నందు కేవలం 70 ఓట్లు మాత్రమే ఇచ్చిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. తమ ప్రభుత్వంలో కూడా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. వ్యక్తులు రౌడీయిజం చేస్తూ గంజాయిని విచ్చలవిడిగా అమ్ముతున్నరని అలాంటి వ్యక్తులు పెంచి పోషిస్తున్న ఘనత గత పాలకులకే దక్కుతుందని, అదే తమ నాయకుడు ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎక్కడ రౌడీయిజం సాగనివ్వకుండా. గంజాయిపై ఉక్కుమా దం మోపుతూ ప్రజా రంజికంగా పరిపాలన చేస్తున్నారని. ప్రజలు మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మంచితనాన్ని చూసి ఉరవలేక నేడు మాజీ ఎమ్మెల్యే ఈ విధంగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని. ఇకనైనా ఇటువంటి ప్రచారాలు మానుకోకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డికి తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి విజయ్ కుమార్. కాసరం రమేష్. నాగమల్లి దుర్గాప్రసాద్. ఎం సుబ్బయ్య. ఉమేష్ రావు. గోపీనాథ్. గుర్రప శెట్టి. కిట్టు. వేలు. సుప్రజ. సిద్దులయ్య తదితరులు ప్రసంగించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** నేడు జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలపై రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు రాష్ట్ర రాజధాని నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాలతో ఎస్ఐ అజయ్ కుమార్ మండల పరిధిలోని మావిళ్ళపాడు ఆదర్శ పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఒక వ్యక్తిసమాచార ఆర్థిక భద్రత పరమైన నేరాలకు పాల్పడడం సైబర్ నేరాలుగా పరిగణిస్తారన్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యక్తిగత సమాచారాన్ని,అనుమతి లేకుండా తస్కరించడం నేరం అని అన్నారు. నేడు సైపట్ నేరాలు అధికమయ్యాయి కాబట్టే అపరిచితులు పలు రకాల మెసేజ్లు,బ్యాంకు రుణాలు ఇస్తామనిఆశ చెప్పడం వంటివి, గుర్తించిమోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ మనోహర్ మాట్లాడు తూ రక్తదానం ప్రాణదానంతో సమానమైనదని ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని ఎందుకు సంబంధించి ఎటువంటి అనుమానాలకు తావియరాదని అన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు సహదేవ నాయుడు మాట్లాడుతూ సావిత్రమ్మ కళాశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో రక్తదానం చేయడానికి ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల లావు అవుతామని ఇటువంటి ఎన్నో అపోహలతో ఉన్నటువంటి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# జిలాని బాషా నాయీ బ్రాహ్మణులకు బహిరంగం క్షమాపణ చెప్పాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నాయి బ్రాహ్మణులను కించపరుస్తూ మాట్లాడిన డాక్టర్ జిలాని భాష వెంటనే తమ కులానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమలిన సభ్యులు వైద్యం శాంతారాం డిమాండ్ చేశారు. కడప పట్టణంలో రెండు రోజుల క్రితం డాక్టర్ జిలాని బాషా మీడియా సమావేశంలో నాయి బ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన విధానాన్ని సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన ఖండించారు. ఒక వైద్య వృత్తిలో ఉంటూ చలాని భాష తమ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా జిలాని బాషా నాయి బ్రాహ్మణులకు బహిరంగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జిలాని భాష ఇలాంటి కుల దూషణ పునరావృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. జిలాని భాష నువ్వు సోషల్ మీడియాలో క్షమాపణలు చెప్పడం తమ కులానికి సబబుగా లేదని, ఏ మీడియా సమావేశంలో అయితే నువ్వు మా కులాన్ని కించపరిచావో అదే విధంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి క్షమాపణలు బహిరంగంగా తమకులానికి చెప్పాలన్నారు. లేనియెడల నిన్ను, మీ ఇంటిని ముట్టడిస్తామని జిల్లాని భాషను హెచ్చరించారు. భవిష్యత్తులో ఎవరు కూడా తమ నాయి బ్రాహ్మణ కులాన్ని కించపరచకుండా, త్వరలో రాజకీయ పార్టీలకు అతీతంగా నాయి బ్రాహ్మణ జేఏసీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

# రాష్ట్ర రైతాంగ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

పలమనేరు, మేజర్ న్యూస్: ఏపీ రైతు సంఘం రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్ర రైతాంగ సమస్యల పైన స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఉదయం తాసిల్దార్ కు వినతి పత్రాన్నిరైతు సంఘం జిల్లా అధ్యక్షులుఉమాపతి నాయుడుఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గిరిధర్ గుప్తా, రాజా, జానకి,రాము, తదితరులు పాల్గొన్నారు.

